నింగినంటుతున్న నిత్యావసరాలు

- ఎండు మిర్చి కిలో రూ.300 పైమాటే
- రూ.వందకు చేరువలో ఉల్లిపాయలు
- బియ్యం, పప్పులు, వంట నూనెలు పైపైకే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

నిత్యావసరాల ధరలు నింగినంటుతున్నాయి. ఒకవైపు ఉల్లి ధరలు ఇప్పటికే కిలో రూ.100కు సమీపించింది. మరోవైపు ఎండు మిరప కూడా సామాన్యులకు దడ పట్టిస్తోంది. బయట మార్కెట్లో మిర్చి ధర కిలో రూ.300 పైబడి భారంగా మారింది. కందిపప్పు నుంచి పామాయిల్ దాకా ప్రతి నిత్యావసర సరుకు ధరలు పైపైకి ఎగబాకుతుండటంతో ప్రజల బతుకుబండి ముందుకు సాగక సాగిలపడుతోంది. రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఈ ధరల మోతపై ప్రణాళికా శాఖ తాజాగా నివేదిక విడుదల చేసింది. గతేడాది ఇదే కాలంతో పోల్చినప్పుడు పలు సరుకుల ధరల్లో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది.

ఎండు మిర్చి ధరలు ఏడాది కాలంలో భారీగా పెరిగాయి. గ్రేడ్-1 మిరపకాయల కిలో ధర తాజాగా 297.41గా రికార్డు అయింది. గతేడాది రూ.181.63తో పోలిస్తే ఏకంగా 115.78 శాతం ధర పెరిగింది. గ్రేడ్-2 మిరపకాయల ధర ప్రస్తుతం కిలో రూ.265.72గా ఉండగా, గత నెలలో 259.01తో పోలిస్తే 2.59 శాతం, గతేడాది రూ.160.16గా ఉన్న ధరతో పోలిస్తే 105.56 శాతం పెరగడం గమనార్హం. అయితే బహిరంగ మార్కెట్లో కిలో రూ.300కు పైగానే అమ్ముతున్నారు. దీంతో వినియోగదారులపై మరింత భారం పడుతోంది.

ఉల్లిపాయల ధరలు కూడా అదుపులోకి రావడం లేదు. గ్రేడ్-2 ఉల్లిపాయలు కిలో రూ.63.61గా ఉంది. ఆగస్టు 20న ఇదే ధర రూ.43.20గా ఉండగా, నెల వ్యవధిలో కిలోకు రూ.20.41 పెరిగింది. గతేడాది సెప్టెంబరు 20న కిలో రూ.25.71 ఉండగా, ఏడాది కాలంలో రూ.37.90, అంటే ఏకంగా 147.41 శాతం పెరుగుదల నమోదైనట్టు తేలింది. గ్రేడ్-2 ఉల్లి ధర కూడా తాజాగా కిలో రూ.55.73గా ఉండగా, గత నెలలో రూ.36.58గా, గతేడాది రూ.20.89గా ఉండడం గమనార్హం. బయట మార్కెట్లో, చిన్న దుకాణాల్లో అయితే కిలో రూ.75 వరకు చేరిపోయింది.



బియ్యం కిలో వంద

బియ్యం ధరల్లోనూ పెరుగుదల స్పష్టంగా నమోదైంది. గ్రేడ్-1 సూపర్‌ఫైన్ బియ్యం కిలో ధర రూ.68.41గా ఉండగా, గత నెలలో రూ.66.18గా, గతేడాది రూ.60.04తో నమోదైంది. అంటే 8.37 శాతం పెరిగినట్టు తేలింది. గ్రేడ్-2 ఫైన్ బియ్యం కిలో ధర 60.70గా ఉండగా, గత నెలతో పోలిస్తే 2.86 శాతం, గతేడాదితో పోలిస్తే 8.22 శాతం పెరిగింది. దుకాణాల్లో కిలో సూపర్ ఫైన్ బియ్యం 75 నుంచి 80 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. కొన్ని దుకాణాల్లో సింగిల్ పోలిష్ బియ్యం అంటూ కిలో వంద రూపాయలకు విక్రయిస్తుండడం గమనార్హం.

వంట నూనెల ధరలూ పైపైకే..

వంట నూనెల ధరల్లోనూ పెరుగుదల నమోదైంది. పామాయిల్ లీటరు ధర ప్రస్తుతం 155.20గా ఉండగా, గత నెలలో 153.45గా, గతేడాది రూ.131.13గా ఉంది. అంటే 24.07 శాతం పెరిగింది. సన్‌ఫ్లవర్ రిఫైన్డ్ ఆయిల్ లీటరు ధర 181.50గా నమోదైంది. గత నెల ధర 179.22తో పోలిస్తే 1.27 శాతం, గతేడాదితో పోలిస్తే 32.07 శాతం అధికంగా ఉంది. వేరుశెనగ నూనె లీటరు ధర 185.18గా ఉంది. గతేడాది రూ.159.71తో పోలిస్తే 25.47 శాతం పెరిగింది.

గ్రేడ్-1 కందిపప్పు కిలో రూ.135.41గా ఉంది. గతేడాది రూ.116.04గా ఉండగా, ఏడాది కాలంలో 19.37 శాతం పెరిగింది. గ్రేడ్-2 కందిపప్పు కిలో రూ.124.28గా నమోదైంది. గతేడాదితో పోలిస్తే 18.55 శాతం పెరిగింది.

నిరసన ప్రదర్శనపై లాఠీచార్జ్‌కి సిపిఎం ఖండన

- స్పోర్ట్స్ కోటా నియామకాలపై న్యాయ విచారణ జరపాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిరసన ప్రదర్శనపై లాఠీచార్జ్ చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిఎస్‌సిలో స్పోర్ట్స్ కోటా నియామకాలపై న్యాయ విచారణ జరపాలని కోరారు. డిఎస్‌సి స్పోర్ట్స్ కోటా నియామకాల సమస్యపై ఆందోళనకు దిగిన వైసిపి కార్యకర్తలు/ నిరుద్యోగులపై లాఠీచార్జ్‌ను సిపిఎం రాష్ట్ర కమిటీ ఖండిస్తోందని పేర్కొన్నారు. తమ సమస్యలపై ప్రభుత్వానికి నిరసన తెలియజేయడం ప్రజాస్వామ్యంలో పార్టీలు, సంఘాలు, సంస్థల ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును నిరాకరించడం అప్రజాస్వామికమని తెలిపారు. సవాళ్ళకు ప్రతి సవాళ్ళు బదులుగా సమస్యను పరిష్కరించడానికి న్యాయ విచారణ జరిపితే వాస్తవాలు వెల్లడవుతాయని అన్నారు. ఉపాధ్యాయులను తమ ప్రయోజనాల కోసం అడ్డం పెట్టుకోవడం సమంజసం కాదని సిపిఎం భావిస్తోందని తెలిపారు. డిఎస్‌సి నియామకాలపై వచ్చిన ఆరోపణలకు ప్రభుత్వం తగు సమాధానాలు చెప్పకుండా ఉపాధ్యాయులను పోటీగా రంగంలోకి దింపడం సమస్యను మరింత జటిలం చేయడంతోపాటు పరస్పర ఉద్రిక్తతలకు దారితీస్తాయని తెలిపారు. ఇటువంటి చర్యలను మానుకోవాలని ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ కోరుతోందన్నారు.

ధరలు తగ్గించాలి

- ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి వి సావిత్రి డిమాండ్ చేశారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు కె శ్రీదేవి, కోశాధికారి డి శ్రీనివాస కుమారితో కలిసి మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బియ్యం కట్ట రూ.1800 నుంచి రూ.2000 వరకూ చేరిందన్నారు. కరువు, నిత్యావసరాల ధరల పెరుగుదల నేపథ్యంలో రేషన్ దుకాణాల ద్వారా ప్రజలందరికీ 14 రకాల నిత్యావసర వస్తువులను సబ్సిడీపై అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు బజార్లలో కూరగాయలు తక్కువ ధరలకు విక్రయించాలని, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, దళారుల దోపిడీని అరికట్టాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వాటిని వచ్చే నెల రెండున ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు తెలిపారు. స్త్రీ శక్తి పథకం అమలుతో ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య, సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలు అధికంగా ఉన్న బస్సు స్టాపుల వద్ద బస్సులను నిలపడం లేదన్నారు. అన్ని బస్టాప్‌ల వద్ద బస్సులు తప్పనిసరిగా ఆపాలని, మహిళలతో గౌరవంగా వ్యవహరించేలా సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సావిత్రి , శ్రీదేవి, శ్రీనివాస కుమారి

అలిపిరి నడక మార్గంలో చెట్టుపై చిరుత

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల కాలి నడక మార్గంలో చిరుత సంచారం కలకలం రేపింది. అలిపిరి నడక మార్గంలో ఓ చెట్టుపై చిరుతను చూసిన శ్రీవారి యాత్రికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే టిటిడి అధికారులకు సమాచారం అందించారు. దీంతో అటవీ శాఖ అధికారులు వచ్చి అక్కడ పరిస్థితిని సమీక్షించారు. రాత్రి వేళ వచ్చే చిరుత ఉదయం పూట కనిపించడంతో ఈ ప్రదేశంలో ఎన్ని చిరుతలున్నాయన్న దానిపై ఆరా తీస్తున్నారు. తరచూ ఏడో మైలు నుంచి నరసింహస్వామి ఆలయం మధ్య ప్రాంతంలో చిరుత సంచారం ఉందని అటవీ అధికారులు గుర్తించారు. మంగళవారం ఉదయం 2800వ మెట్టు దగ్గర చిరుత పులి కనిపించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రాత్రి వేళ కాలినడకన యాత్రికులను అనుమతించబోమని అధికారులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఈ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
తేది : 19.09.2026
DIPRNo.21532/CL/ADVT/1/1/2021-22

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
స్థిరాస్తి అమ్మకానికి సంబంధించిన అమ్మకపు ప్రకటన
Rs.1113000 | 27.10.2026 From 11.00 AM to 12.30 PM | Rs.111300 | Rs.10,000
తేది - 23.09.2026

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India — Relationship beyond banking
బుక్కాపురం బ్రాంచ్ — Email: Bukkapuram.Vijayawada@bankofindia.bank.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
రిజర్వుధర: రూ.34,87,000/- ఇంఐడి రిజర్వుధర యొక్క 10% అనగా : రూ.3,48,700/-
ఈ-వేలం తేదీ & సమయము: 27-10-2026 న ఉ။ 11.00 గం။ నుండి సా။ 5.00 గం။ వరకు
తేది: 19.09.2026, ప్రదేశం: బుక్కాపురం

చోళమండలం ఇన్వెస్ట్మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
డిమాండ్ నోటీసు
HL22N000086495
స్థలము: నంద్యాల, ఆంధ్రప్రదేశ్
తేది: 09.09.2026
చోళమండలం ఇన్వెస్ట్మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
NIWAS HOUSING FINANCE
స్వాధీనత నోటీసు (రూల్ 8(1) మరియు (2))
LNNANOHL-10230036285 | రూ.7,09,292/- | 17-సెప్టెంబర్-2026
LNNANLAP-01230028245 | రూ.4,00,863/- | 17-సెప్టెంబర్-2026
LNNANLAP-03230029995 | రూ.5,04,869/- | 17-సెప్టెంబర్-2026
LNYMM0HL-10240050534 | రూ.6,99,534/- | 17-సెప్టెంబర్-2026
LNYMMLAP-08240046757 | రూ.6,21,410/- | 17-సెప్టెంబర్-2026
తేది: 23.09.2026

బ్యాంక్ ఆఫ్ ఇండియా
కర్నూలు బ్రాంచ్ — Email: Kurnool.Vijayawada@bankofindia.bank.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
రిజర్వుధర: రూ.21,27,000/- ఇంఐడి రిజర్వుధర యొక్క 10% అనగా : రూ.2,12,700/-
ఈ-వేలం తేదీ & సమయము: 27-10-2026 న ఉ။ 11.00 గం။ నుండి సా။ 5.00 గం။ వరకు
తేది: 19.09.2026, ప్రదేశం: కర్నూలు

డిమాండ్ నోటీసు
ఎడెల్వీస్ అసెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
11.09.2026 and Rs. 15,77,919.64
తేది: 23.09.2026
Edelweiss



తెలుగులో
జెన్ Z నేర్పిన పాఠం
ఐదు ప్రచురణకర్తలతో కలిసి ప్రచురించినది
వెల.70/-లు అన్ని బ్రాంచీల్లో అందుబాటు రూ. 50/-
ప్రచురణ
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోర్ నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057
బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు